
గాంధారిలో దుర్గామాత నిమజ్జన శోభాయాత్ర


మద్నూర్‌లో..


డోంగ్లీలో..

# అట్టహాసంగా దుర్గమ్మ శోభాయాత్ర

• మండపాల వద్ద ప్రత్యేక పూజలు • మంగళహారతులతో స్వాగతాలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, అక్టోబర్ 24: తొమ్మిది రోజులపాటు భక్తుల పూజలను అందుకున్న దుర్గామాత నిమజ్జనాన్ని మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అందంగా అలంకరించిన రథాలపై దుర్గామాత విగ్రహాలను ఉంచి గ్రామాల్లోని ప్రధాన వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు దాండియా ఆడుతూ సందడి చేశారు. రథానికి అడుగడుగునా మంగళహారతులు పట్టారు. అనంతరం స్థానిక చెరువులు, వాగుల్లో విగ్రహాలను నిమజ్జనం చేశారు.


శోభాయాత్రలో భాగంగా వెల్లనూర్‌లో కోలాటం ఆడుతున్న మహిళలు

సదాశివనగర్ మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలో రెడ్డి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జన శోభాయాత్రను మంగళవారం ప్రారంభించారు. అందంగా అలంకరించిన రథంపై అమ్మవారి విగ్రహాన్ని ఉంచి నిమజ్జనానికి తరలించారు. స్థానిక చెరువులో రాత్రి నిమజ్జనం చేస్తామని మండప నిర్వాహకులు తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటుచేసిన మండపం వద్ద భక్తులకు అన్నదానం చేశారు.

రామారెడ్డిలో ఏర్పాటుచేసిన దుర్గామాత విగ్రహాల నిమజ్జనాన్ని వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి పోసిన ఒడిబియ్యంతో అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటుచేశారు. ప్రజా ప్రతినిధులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గాంధారితోపాటు సీతాయిపల్లి, పొతంగల్ కలాన్, పొతంగల్ కుర్దు, మాతు సంగెం, గండివేట్, పేట్ సంగెం, గౌరారం, దుర్గం, గుర్జాల్, మాధవపల్లి, గుడిమెట్, బొప్పాజీవాడి గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. మండల కేంద్రంలో నవదుర్గ సేన యువజన సంఘంతోపాటు, దుర్గా యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాలకు వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అందంగా అలంకరించిన వాహనాల్లో విగ్రహాలను ఉంచి శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు. యువకులు, మహిళలు దాండియా ఆడుతూ వాహనాల ఎదుట సందడి చేశారు. అనంతరం స్థానిక చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు.

నిజాంసాగర్ మండలంలోని గోర్గల్ గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దుర్గారెడ్డి దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శోభాయాత్రను ప్రారంభించారు. మహ్మద్‌నగర్, నిజాంసాగర్, గున్కుల్, నర్వ, మాగి, బుర్గుల్, కొమలంచ, సింగీతం, వడ్డేపల్లి, గోర్గల్, మల్లూర్, మంగ్లూర్‌గ్రామాల్లో ఏర్పాటుచేసిన దుర్గాదేవి మండపాల వద్ద ప్రత్యేక పూజలు చేసి శోభాయాత్రను ప్రారంభించగా.. ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వెల్లనూర్‌లో నిర్వహించిన శోభాయాత్రలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మాజీ సర్పంచ్ ఆనంద్‌కుమార్, సొసైటీ చైర్మన్ నర్సింహారెడ్డి, నాయకులు ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, మండప నిర్వాహకులు, మాలధారులు, మహ్మద్‌నగర్‌లో నాయకులు విజయ్, ప్రకాశ్ తదితరులు శోభాయాత్రలో పాల్గొన్నారు.

మద్నూర్‌లో దుర్గామాత శోభాయాత్ర నిర్వహించారు. ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు.

డోంగ్లీలో నిర్వహించిన శోభాయాత్రలో మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


మహ్మద్‌నగర్‌లో దుర్గామాత శోభాయాత్రను నిర్వహిస్తున్న భక్తులు


పిట్లం మండలం మద్దెల్‌చెర్వులో రూ.లక్షా15వేలకు దుర్గామాత లడ్డూను దక్కించుకున్న భక్తుడు రాజేందర్


అడ్లూర్ ఎల్లారెడ్డిలో దుర్గాదేవి విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న మాలధారులు


రామారెడ్డిలో..

## దుర్గామాత లడ్డూ @ 1.15 లక్షలు

పిట్లం, అక్టోబర్ 24: మండలంలోని మద్దెల్‌చెర్వు గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం వద్ద లడ్డూను మండప నిర్వాహకులు సోమవారం వేలం వేశారు. రాజేందర్ అనే భక్తుడు రూ.1,15,111కు లడ్డూను వేలంలో దక్కించుకున్నాడు. కలిశాన్ని వేలం వేయగా.. గొల్ల లక్ష్మణ్ 45 వేల రూపాయలకు తీసుకున్నాడు. వీరిని మండప నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. గ్రామంలో దుర్గామాత లడ్డూ మొదటిసారి లక్ష రూపాయలకు పైగా ధర పలికిందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేశ్ గౌడ్, గ్రామపెద్దలు నడిపి గంగారాం, శ్రీనివాస్‌రెడ్డి, విఠల్‌రెడ్డి, హన్మాండ్లు, గైని సురేశ్, వికాస్‌రావు, లాలయ్య, బాలు, మండప నిర్వాహకుడు శివశంకర్ సార్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా క్రికెట్ టోర్నీ విజేత ఫియర్‌లెస్ ఫైటర్ జట్టు


ట్రోఫీతో ఫియర్‌లెస్ ఫైటర్ జట్టు, నిర్వాహకులు

గాంధారి, అక్టోబర్ 24: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల మైదానంలో దసరా పండుగను పురస్కరించుకొని వారం రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ సోమవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో మండల కేంద్రానికి చెందిన ఫియర్‌లెస్ ఫైటర్ జట్టు విజేతగా నిలువగా.. టైగర్ బ్రదర్స్ జట్టు రన్నరప్‌గా నిలిచింది. విజేతతోపాటు రన్నర్‌గా నిలిచిన జట్టుకు టోర్నీ నిర్వాహకులు పవన్ యూత్ సభ్యులు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నిర్వాహకులు మాట్లాడుతూ.. యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని, శారీరకంగా దృఢంగా ఉంటామని అన్నారు. కార్యక్రమంలో పవన్ యూత్ సభ్యులు దయానంద్, దత్తు, రమేశ్, చందు, ఉదయ్, సంతోష్, సజన్ రాజ్, దొల్లు నవీన్, కళ్యాణ్, సతీశ్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ

తాడ్వాయి, అక్టోబర్ 24: మండలంలోని దేమికలాన్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని బుధవారం ప్రారంభించనున్నట్లు గ్రామస్తులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిందర్‌రెడ్డి, కార్యదర్శి గోపాల్‌రావు కోరారు.

## సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలి

జుక్కల్ మండల బీఆర్ఎస్ నాయకుల పిలుపు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నిజాంసాగర్, అక్టోబర్ 24: ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈనెల 30న జుక్కల్ నియోజకవర్గంలో నిర్వహించే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ జుక్కల్ మండల నాయకులు నీలూ పటేల్, సాయాగౌడ్ కోరారు. జుక్కల్ మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జుక్కల్ చౌరస్తాలో నిర్వహించనున్న బహిరంగసభకు బీఆర్ఎస్ శ్రేణులతోపాటు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాధవరావు దేశాయ్, సొసైటీ చైర్మన్ శివానంద్, బొంపల్లి రాములు, బస్వంత్ శెట్కార్, వాసవి రమేశ్, కిరణ్, రమేశ్, గంగన్న తదితరులు పాల్గొన్నారు.